# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 335 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 15 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## డొమెస్టిక్ సిలిండర్ల కోసం
# ఆందోళన అవసరం లేదు

### కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు.. సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం

### ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష

### ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన



**హైదరాబాద్,మార్చి14(ప్రభాత ఉదయం):**

తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్టిబ్యూటర్ లు ..మిగతా 2లో



## నూతన దంపతులు సూర్య విక్రమాదిత్య కోడలు సాక్షిలను ఆశీర్వదించిన
# ఏపీ సీఎం చంద్రబాబు

### ఏపీ సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు

**హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య, కోడలు సాక్షి దంపతులను ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు విచ్చేసి, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య, కోడలు సాక్షి దంపతులను ఆశీర్వదించారు.ప్రజాభవన్‌కు చేరుకున్న చంద్రబాబు ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క--నందిని దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, వారి భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేశారు.గత మార్చి 5వ తేదీన సూర్య విక్రమాదిత్య వివాహ వేడుక జరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భట్టి విక్రమార్క స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి చంద్రబాబును వివాహానికి ఆహ్వానించారు. అయితే అప్పట్లో ఉన్న అత్యవసర కార్యక్రమాలు, బిజీ షెడ్యూల్ కారణంగా చంద్రబాబు వివాహానికి హాజరుకాలేకపోయారు. ఈ నేపథ్యంలోనే నేడు ప్రత్యేకంగా ప్రజాభవన్‌కు విచ్చేసి నూతన దంపతులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

# రికార్డు విద్యుత్ సరఫరా

### అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

### మరోమారు గరిష్ట విద్యుత్ సరఫరా

### అవసరాలను ఎదుర్కొనే సత్తా ఉదన్న భట్టి



**హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13న తెలంగాణ విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు ..మిగతా 2లో

# మొజ్తబా ఆచూకీ చెబితే... రూ.92 కోట్లు నజరానా



### రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా

**వాషింగ్టన్,మార్చి14(ప్రభాత ఉదయం):**

ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే 'రివార్డ్ ఫర్ జస్టిస్'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

## కొండగట్టుకు బండిసంజయ్
# పాదయాత్ర

### బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

### కరీంనగర్ మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు

### స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక


### రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి

### కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ



**కరీంనగర్,మార్చి14(ప్రభాత ఉదయం):**

కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ..మిగతా 2లో




2

## శ్రీశైలంలో గవర్నర్
# దంపతుల పూజలు

### రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్

### కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం



### తమిళనాడులో ప్రైవేటు కాలేజీ బస్సును
# ఢీకొట్టిన గూడ్స్ రైలు

**కరూర్, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

తమిళనాడులోని కరూర్‌లో ఒక గూడ్స్ రైలు ప్రైవేటు కాలేజీ బస్సును ఢీకొట్టిన ఘటనలో 23 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడగా, అందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రైల్వే లెవల్ క్రాసింగ్ దాటేందుకు ప్రయత్నించిన కాలేజీ బస్సును గూడ్స్ రైలు ఢీకొట్టింది. తాంతోణి సమీపంలోని ఒక ప్రైవేటు కళాశాలకు చెందిన బస్సు విద్యార్థులతో బయలుదేరింది.

సాయంత్రం వెళ్లియణై వద్ద కుళత్తూరులోని మానవరహిత రైల్వే లెవల్ క్రాసింగ్‌ను దాటేందుకు బస్సు డ్రైవర్ ప్రయత్నించాడు. ఆ సమయంలో వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టడంతో బస్సు వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైంది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. 21 మందిని కరూర్ ప్రభుత్వ ఆసుపత్రి, ఇద్దరిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# డొమెస్టిక్ సిలిండర్ల కోసం ఆందోళన అవసరం లేదు

మొదటి పేజీ తరువాయి...

ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు

కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.



## శ్రీశైలంలో గవర్నర్ దంపతుల పూజలు

### రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్

### కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం

**శ్రీశైలం,మార్చి14(ప్రభాత ఉదయం):**

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇదిలావుంటే శ్రీశైలంలో భారీగా రద్దీ పెరగింది. వరు సెలవులకు తోడు కన్నడ భక్తుల రాకతో శ్రీశైలం కిటకిటలాడుతోంది.

# కొండగట్టుకు బండిసంజయ్ పాదయాత్ర

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభ మైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చిగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.



## రికార్డు విద్యుత్ సరఫరా

మొదటి పేజీ తరువాయి...

335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ కంటే ఎక్కువ.ఉష్ణోగ్రతలు పెరగడం , వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం, గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి. రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం. సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ ,సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ

### టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం.. డిజిటల్ ఎకానమీకి సాంకేతిక సహకారం



**హైదరాబాద్,మార్చి14(ప్రభాత ఉదయం):**

టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.


# 50 ఏళ్ల లోపు వారికి అనుమతి కుదరదు

### శబరిమలలో మహిళలకు ప్రవేశం

### యూ టర్న్ తీసుకున్న కేరళ ప్రభుత్వం.. సుప్రీంకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

**తిరువనంతపురం,మార్చి14(ప్రభాత ఉదయం):**

50 ఏళ్లలోపు మహిళల్ని శబరిమల ఆలయంలోకి అనుమతించే అంశంపై కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల్ని ఆలయంలోకి అనుమతించకూడదని నిర్ణయించింది. ఈ మేరకు కేరళం సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో దీనిపై ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. భక్తుల మనోభావాలు, ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాల్ని దృష్టిలో ఉంచుకుని, వాటిని కాపాడాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, త్వరలోనే కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ కోణంలోనే ఎల్డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శబరిమల ఆలయంలోకి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రవేశం కల్పించాలని కొన్నేళ్లక్రితం ఆందోళనలు చెలరేగాయి. అయితే, ఈ నిర్ణయాన్ని శబరిమల ఆలయ యాజమాన్య బాధ్యతలు చూసే ట్రావెన్‌కోర్ దేవస్తాన బోర్డు వ్యతిరేకించింది. ఎప్పటినుంచో ఉన్న సంప్రదాయం ప్రకారం.. మహిళలకు మెనుస్ట్రువల్ సైకిల్ ఉండే పదేళ్ల వయసు నుంచి 50 ఏళ్ల వయసు మహిళల్ని ఆలయంలోకి అనుమతించబోమని తెలిపింది. ఈ నిర్ణయాన్ని 2018లో ప్రభుత్వం వ్యతిరేకించింది. అన్ని వయసుల వారికి ఆలయ ప్రవేశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం అందరు మహిళలు ఆలయంలోకి వెళ్లొచ్చని తెలిపింది.



అయితే, ఇప్పుడు ఈ నిర్ణయాన్ని ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. పాత సంప్రదాయాల ప్రకారమే 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తామని కోర్టుకు తెలిపింది. ఈ అంశంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో చెప్పేందుకు తుది గడువు కావడంతో తాజా నిర్ణయాన్ని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ అంశంపై వచ్చే నెల 7 నుంచి సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. మరోవైపు ప్రభుత్వం యూటర్న్ తీసుకోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఇంతకాలం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై నమోదైన కేసుల సంగతేంటని ప్రశ్నిస్తున్నాయి. ఈ నిరసనలకు సంబంధించి నమోదైన కేసుల్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

# పెట్రోల్, డీజిల్‌లకు కొరత లేదు


### బాటిళ్లలో వాటిని సరఫరా చేస్తే కఠిన చర్యలు

### తమిళనాడు ఘటనలో డీలర్‌షి రద్దు చేసిన కేంద్రం

### ఇంధన సరఫరాలపై పెట్రోలియం శాఖ కీలక ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ,మార్చి14(ప్రభాత ఉదయం):**

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందు జాగ్రత్తగా పెట్రోల్ , డీజిల్ ను.. సీసాలు, డబ్బాలు లాంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీచేసింది. అదే సమయంలో దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడంవల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని భరోసా ఇచ్చింది. కంగారు పడి కొనుగోళ్లకు దిగవద్దని ప్రజలకు సూచించింది. సాధారణ కంటెయినర్‌లలో



పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించింది. ఇక గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్‌ల విషయంలో నెలకొన్న భయాందోళనలపై ఇటీవల మార్కెటింగ్ ఆయిల్ ర్గి÷నైరీ విభాగం జాయింట్ సెక్రెటరీ కూడా స్పందించారు. ఎల్‌పీజీ డెలివరీల్లో ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. గ్యాస్ ఉత్పత్తిని భారతీయ ర్గి÷నైరీలు 30 శాతం మేర పెంచాయని అన్నారు. గృహ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్టు తెలిపారు. ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు బదిలీ చేసింది. కీలక రంగాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా జరిగేలా మార్గదర్శకాల రూపకల్పన, అమలు బాధ్యతలను రాష్ట్రాలకు బదిలీ చేసింది.

## కమర్షియల్ గ్యాస్ కొరతతో
# కట్టెల పొయ్యిలపై బిర్యానీ తయారు




కట్టెలపై తయారు చేస్తున్న బిర్యానీ

**బుద్వేల్, మార్చి 14 (ప్రభాత ఉదయం)**


కమర్షియల్ గ్యాస్ కొరత తో హొటళ్ల నిర్వాహకులు కట్టెల పొయ్యిలకు మారారు. అత్తాపూర్, మైలార్దేవ్‌పల్లి ప్రాంతాలలో ఉన్న హోటళ్ల నిర్వాహకులు వంట చేయడానికి ఖాళీ స్థలాలు అద్దెకు తీసుకుని అక్కడ కట్టెల పొయ్యిలు ఏర్పాటు చేసి బిర్యానీలు తయారు చేస్తున్నారు. గతంలో కట్టెల పొయ్యిలపైనే బిర్యానీ తయారు చేసినప్పటికి స్థలం, పొగ కారణంగా గ్యాస్ స్టవ్ లపై బిర్యాని తయారు చేయడం ప్రారంభించారు. ప్రస్తుతం కమర్షియల్ గ్యాస్ కొరత తో తిరిగి కట్టెల పొయ్యికి మారిపోయారు. కమర్షియల్ గ్యాస్ కొరత కారణంగా టీ, టిఫిన్లు ఒక సమయం పెట్టుకుని ఆ సమయంలోనే విక్రయిస్తున్నారు. గతంలో 24 గంటలు నడిపిన అత్తాపూర్ బట్టర్ ఇడ్లీ లాం టి హోటళ్లు ప్రస్తుతం ఉదయం, సాయంత్రం వేళలలోనే నడిపిస్తున్నారు. హోటళ్లలలో గ్రీన్ చికెన్, షవర్మా లాంటివి తగ్గించామని నిర్వాహకులు చెబుతున్నారు.

**ఫంక్షన్ హాల్ అద్దెకు తీసుకుని కట్టెల పొయ్యిపై బిర్యానీ తయారు చేస్తున్న హోటళ్లు :**

మైలార్దేవ్‌పల్లి కి చెందిన ఓ హోటల్ నిర్వాహకులు కమర్షియల్ గ్యాస్ కొరతతో స్థానికంగా ఉన్న ఓ ఫంక్షన్ హాల్ అద్దెకు తీసుకుని అక్కడ భిర్యానీ తయారు చేస్తు తమ హోటళ్లకు పంపిస్తున్నారు. అదే హోటల్ నిర్వాహకులు అత్తాపూర్ లో హలీం తయారు చేసి మైలార్దేవ్‌పల్లికి పంపిస్తున్నట్లు తెలిసింది.

**కట్టెలకు పెరిగిన డిమాండ్ :**

కమర్షియల్ గ్యాస్ కొరత తో కట్టెలకు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రేటు పలుకుతుంది. హైదరగూడ, అత్తాపూర్ ప్రాంతాలలో కట్టెలు కిలో రూ.10 నుంచి రూ.13లు పలుకుతుంటే, మైలార్దేవ్‌పల్లిలో కిలో రూ.15 నుంచి రూ 20 వరకు పలుకుతుందని చెబుతున్నారు.




మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, పి కార్తీక్ రెడ్డి లకు ఆహ్వానం అందచేస్తున్న మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు

## రాజేంద్రనగర్‌లో జరిగే.. మహనీయుల జయంతి ఉత్సవాలకు రండి

**బుద్వేల్, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

ఆరాంఘర్ చౌరస్తా, రాజేంద్రనగర్ లలో నిర్వహించనున్న బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి లకు జయంతి ఉత్సవాల కమిటీ ప్రతనిధులు శనివారం ఆహ్వాన పత్రిక ను అందజేశారు. మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేశ్, కో ఛైర్మన్ నందిగామ నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి మంగలారం శ్రీనివాస్, కోశాధికారి పలుగుచెరువు మహేందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శ్రీనగర్ లోని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. నబితా ఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆహ్వానం అందజేశారు. రాజేంద్రనగర్ లో మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడానికి మార్గం వేసింది మీరే అని సబితా ఇంద్రారెడ్డి ముందు గుర్తు చేసుకున్నారు. స్పందించిన సబితా ఇంద్రారెడ్డి తప్పకుండ మహనీయుల జయంతి ఉత్సవాలకు వస్తానని హామి ఇచ్చినట్లు జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి, పి కార్తీక్ రెడ్డి లను కలసిన వారిలో ఉత్సవాల కమిటీ సలహాదారులు వి. జీవన్దాస్, పోతురాజు యాదయ్య, వేము వందనం, ఎడ్లకాడి సూర్యం, గొడుగు సంజీవ, డి సత్యనారాయణ, పి. మోహన్రావు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్, కొంపల్లి జగదీశ్, పత్యార నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



## నేడు గగన్ పహాడ్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, మార్చి14(ప్రభాత ఉదయం)**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం విద్యుత్ సరఫరా లో ఆదివారం అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి. హర్ష వర్ధన్ ఓ ప్రకటనలో తెలిపారు. సెక్షన్ పరిధిలోని జై భవాని విద్యుత్ ఫీడర్' పరిధిలో స్తంభాల మార్పిడి పనుల నిమిత్తం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. అందుకోసం జై భవాని, ఇండస్ట్రియల్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.




బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద 10వ తరగతి పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు

## రాజేంద్రనగర్ మండలంలో మొదటి రోజు ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

### రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్రావు తనిఖీలు

**బుద్వేల్, మార్చి 14 (ప్రభాత ఉదయం):**

రాజేంద్రనగర్ మండలంలో శనివారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలం పరిధిలోని 22 పరీక్షా కేంద్రాలలో 5,104 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 5.091 మంది విద్యార్థులు హాజరైనారు. 13 మంది విద్యార్థులు గైరాహాజరు అయ్యారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్రావు హైదరగూడ లోని ట్రైనీ స్కాలర్స్ హై స్కూల్, పహడీ లోని న్యూ మూన్ హై స్కూల్ లలో ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారా అని అడిగి తెలుసుకున్నారు. రాజేంద్రనగర్ మండల విధ్యాధికారి శంకర్ రాథోడ్ శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దువా ద గ్లోబల్ స్కూల్, గురునానక్ హై స్కూల్, న్యూ మూన్ హై స్కూల్, ట్రైనీ స్కాలర్ హై స్కూల్ లలో ఆకస్మిక తనిఖీ లు చేశారు.




హైదర్ గూడ ట్రైనీ స్కాలర్స్ హై స్కూల్ వద్ద....

## హిమాయత్ సాగర్‌లో ఓ వ్యక్తి మృతదేహం లభ్యం

**బుద్వేల్, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

హిమాయత్సాగర్ జలాయశంలో 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన ఓ వ్యక్తి మృతదేహాన్ని రాజేంద్రనగర్ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి..... హిమాయత్ సాగర్ లో చాపలు పట్టడానికి వచ్చిన ఓ వ్యక్తికి శుక్రవారం సాయంత్రం చెరువు గట్టున రాళ్ల పక్కన నీళ్లలో ఓ వ్యక్తి మృ తదేహం కనిపించింది. దీంతో అతను భయాందోళనలకు గురై హిమాయత్సాగర్ పైన పనిచేసే బీమ్ రావు కు విషయాన్ని తెలిపాడు. బీమ్ రావు జలమండలి అధికారుల ద్వారా రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు శుక్రవారం ప్రయత్నించగా మృతదేహం తీయడానికి వీలు కాలేదు. శనివారం గజ ఈతగాళ్లను రప్పించి నీళ్లల్లో రాళ్ల సందున ఉన్న వ్యక్తి మృతదేహాన్ని బయటకు తీశారు. చర్మం మొత్తం ఊడిపోయి ఉందని, పుర్రె కనిపిస్తుందన్నారు. ఒంటిపై నల్లటి నైట్ పాయింట్ ధరించి ఉన్నాడని, జర్కిన్ వేసుకుని ఉన్నాడని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఏప్రిల్ 19న హిందూ మహాసమ్మేళనం

**బండ్లగూడ, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

జిహెచ్ఎంసి కిస్మత్పూర్ లో ఏప్రిల్ 19వ తేదీన హిందూ మహాసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కిస్మత్పూర్ గ్రామ పెద్దలు యువకులు తెలిపారు . కిస్పత్పూర్ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సాయంత్రం ఐదు గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. శనివారం కిస్మత్పూర్ లోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమిటీ హాల్లో నిర్వహించిన సమావేశంలో గ్రామ పెద్దలతో పాటు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమం పై చర్చించారు. అనంతరం ఆయా కార్యక్రమాలపై గ్రామ పెద్దలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన అనంతరం ఏప్రిల్ 19వ తేదీన హిందూ మహాసమ్మేళన కార్యక్రమాన్ని చేపడతామన్నారు. దాదాపు 2000మందితో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. ఇందు కోసం కమిటీలను ఏర్పాటు చేసుకొని హిందూ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలతో పాటు యువకుల పాల్గొన్నారు.



న్యూ బ్రిలియంట్ హై స్కూల్ లో జరిగిన సాంస్కృతిక ప్రదర్శన లో పాల్గొన్న విద్యార్థినీలతో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం సంజీవ

## న్యూ బ్రిలియంట్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ ఫెయిర్, సాంస్కృతిక కార్యక్రమాలు

**బుద్వేల్, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్, హైదరూడ న్యూ బ్రిలియంట్ హై స్కూల్ లో శనివారం ఇంగ్లీష్ ఫెయిర్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం సంజీవ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం సంజీవ మాట్లాడుతూ, 25 సంవత్సరాలుగా హైదరూడ, అత్తాపూర్ ప్రాంతాలలో న్యూ బ్రిలియంట్ విద్యా సంస్థల ద్వారా వేలాది మంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు విదేశాలలో ఉన్నారని, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, టీచర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు చదువు తో పాటు సమాజంలో జీవించే విధానాన్ని నేర్పుతున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా షాబాద విజయకుమార్



రాజేంద్రనగర్, మార్చి14 (ప్రభాత ఉదయం) బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ కు చెందిన షాబాద విజయ్ కుమార్ నియమితులయ్యారు ఈ మేరకు. జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా నియమితులైన విజయకుమార్ కు రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.


# మైలార్దేవుపల్లిలో బొడ్రాయి పండుగ




బొడ్రాయి పండుగ లో పాల్గొన్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

మైలార్ దేవుపల్లి బస్తీలో శనివారం బొడ్రాయి పండుగ ఘనం గా జరిగింది. పూజలలో బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. బస్తీ ప్రజలందరికి మేలు జరుగాలని పూజలు చేశారు. పూజలలో ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ సభ్యులు ఎ క్రిష్ణాయాదవ్, రావుల భాస్కర్, కాశమౌని అనిల్ ముదిరాజ్, శశిధర్ రెడ్డి సురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి , దేవులపల్లి దాసు, నర్సింగ్, నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి , కొవాకుల బాబు, బొమ్మరాజు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రా బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధుల తరపున రోడ్డు పక్కన ఉన్న వారికి ఆహారపు ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న యువకులు

### అంగరంగా వైభవంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కుమారుడి


# సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్య రెడ్డిల వివాహం


### నూతన వధూవరులు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్య రెడ్డిలను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు







శనివారంనాడు గద్వాల పట్టణంలో జరిగిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్య వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి,





**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 14(ప్రభాత ఉదయం)**

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కుమారుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి వివాహము ఐశ్వర్య రెడ్డి తో గద్వాల పట్టణంలో అత్యంత వైభవంగా జరిగింది. శనివారం తెల్లవారుజామున నుంచే ప్రారంభమైన ఈ వేడుకకు రాష్ట్ర రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. హాజరైన రాజకీయ ప్రముఖుల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఏపీ జితేందర్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి, నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రి డికె సమరసింహ్మ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ ముఖ్య నేతలున్నారు. ప్రతిపక్ష నేతల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, నాగం జనార్దన్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, తదితరులు హాజరయ్యారు. బీజేపీ నేతలు గద్వాల వెంకటాద్రి రెడ్డి, సంగాల అయ్యపు రెడ్డి,,అప్సర్ పాష తదితరులు హాజరయ్యారు. అదే విధంగా జోగులాంబ జోన్ డిఐజి ఎల్. ఎస్. చౌహాన్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పి శ్రీనివాసరావు హాజరయ్యారు. హాజరైన అతిథులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్య రెడ్డిల

# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జిఎంఆర్, కొత్తకోట మండల నాయకులు




**కొత్తకోట, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బండ్ల జ్యోతి దంపతుల కుమారుడు సాయి సాకేత్ రెడ్డి , సూర్యాపేట జిల్లా వేదిర వారి గూడెం కె జ్యోతి కె వెంకట్ రెడ్డి దంపతులకు ఐశ్వర్య రెడ్డి తో జరిగిన వివాహ వేడుకలకు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు .


# వైభవంగా కొత్తకోట శ్రీ వెంకటగిరి వెంకన్న స్వామి కల్యాణం

### కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి




**కొత్తకోట మార్చి 14 (ప్రభాత ఉదయం)**

కొత్తకోట పట్టణ సమీపంలో వెంకటగిరి క్షేత్రం నందు వెలిసిన శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం శనివారం పూజలు అనంతరం అమ్మవారికి మంత్రోచ్చరణల మధ్య మేళ తాళాలతో స్వామివారి కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. కొత్తకోట పట్టణ ప్రాంతానికి చెందిన భక్తులు సోమవారం నాడు వెంకటగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ గర్భగుడి నుండి ఉత్సవ మూర్తి విగ్రహాలని కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి కళ్యాణం నిర్వహించిన తర్వాత పల్లకిలో కూర్చోబెట్టి పూజలు చేసి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.స్వామి వారి భక్తులు పల్లకి సేవతో గోవింద నామస్మరణల మధ్య భుజాలపై పల్లకిని మోసుతు ఆలయం చుట్టూ భక్తులు ప్రత్యక్షణాలు చేస్తూ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ రెడ్డి, బలిజేపల్లి శ్రీనివాస్, అడ్వకేట్ దినేష్ రెడ్డి, ఆత్మకూర్ నర్సింహారావు దంపతులు, భీమ దత్తు శెట్టి, సంద వెంకటేష్, బలరాం, నరేష్ కుమార్, అనిత,మేడిశెట్టి జ్యోతి ,భీమా సునీత తదితరులు కుటుంబాలు కళ్యాణంలో పాల్గొన్నారు.



## నూతన వధూవరులు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్య రెడ్డిలను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 14(ప్రభాత ఉదయం)**

గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి, బండ్ల జ్యోతి దంపతుల కుమారుడు సాయి సాకేత్ రెడ్డి , వివాహం సూర్యాపేట జిల్లా వేదిర వారి గూడెం చెందిన కె జ్యోతి, కె వెంకట్ రెడ్డి దంపతుల ల కుమార్తె ఐశ్వర్య రెడ్డి లతో పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి క్రీడా వ్యవహారాల సలహాదారు, ఒలంపిక్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ ఫ్లో లీడర్ ఏపీ జితేందర్ రెడ్డి,వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి ,

మానవపాడు మాజీ ఎంపీపీ బోరెల్లి సత్యారెడ్డి, అడ్డాకులు మాజీ ఎంపీపీ డి నాగార్జున రెడ్డి జి కృష్ణ కుమార్ రెడ్డి జి యుగంధర్ రెడ్డి లకు హాజరై నూతన వధూవరులను , కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి14(ప్రభాత ఉదయం)ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గురుకుల విద్యా సంస్థల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇంటి వద్ద కన్నా గురుకులాల్లోనే మంచి ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి పరీక్షకు నాలుగైదు రోజులు గ్యాప్ ఉండడంతో విద్యార్థులు బాగా చదివి ఎక్కువమంది 500 కు పైగా మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి ప్రార్థనలు చేసి, ఇఫ్తార్ విందులో పాటు విద్యార్థులతో భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకులంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి నుషిత, మైనారిటీ సంఘ నేత అతికూరు రెహమాన్, ప్రిన్సిపల్ భవాని, తదితరులు పాల్గొన్నారు.




# ఆసరా గోడ పత్రికల విడుదల

**కొత్తకోట, మార్చి 14(ప్రభాత ఉదయం)**

ఈనెల 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ (ఆసరా) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన గోడపత్రికలను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కల్తీ ఆహారం, నకిలీ ఉత్పత్తులు మరియు అన్యాయ వ్యాపార విధానాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు కూడా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, ఆసరా జిల్లా అధ్యక్షుడు రంగు భరత్, సంస్థ కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు జగదీష్ పాల్గొన్నారు.

## ఆంధ్ర బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మాధవి, తేజ్వీందర్ కౌర్, అపర్ణ రెడ్డి లను సన్మానిస్తున్న ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు



అతిథులతో ఆంధ్రా బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు



మహిళా దినోత్సవం లో పాల్గొన్న మహిళలు

**హైదరాబాద్, మార్చి 14(ప్రభాత ఉదయం)**

ఆంధ్ర బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సైఫాబాద్ లోని పట్టాభి భావనాలయ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (హెచ్ ఆర్) జనరల్ మేనేజర్ వి మాధవి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ రీ కాన్సియిలేషన్ ట్రాన్సాక్షన్ మానిటరింగ్ అండ్ ఏ ఎం ఎల్ జనరల్ మేనేజర్ తేజ్వీందర్ కౌర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ఆర్ హెచ్, డీజీఎం అపర్ణ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ఆంధ్రాబ్యాంకు ...నేడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గా పేరు మార్చుకున్న బ్యాంకులో సేవలు అందించిన ప్రతి ఒక్కరికి బ్యాంకు , ప్రభుత్వాల ద్వారా రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఆంధ్ర బ్యాంకు లో మహిళా ఉద్యోగులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన అనంతరం కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్నట్లు విని ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అంతకుముందు ఆంధ్ర బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి వై ఎల్ ప్రేమ కుమారి స్వాగతోపన్యాసం చేశారు. సంఘ ఉపాధ్యక్షురాలు వై త్రిపురాంబ లతో కలిసి ఆమె మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకు అభివృద్ధి కోసం కృషిచేసి ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఒక్కరికి బ్యాంకు ద్వారా రావలసిన అన్ని సౌకర్యాలను కల్పించడానికి ఆంధ్ర బ్యాంక్ ఉన్నతాధికారులు కృషి చేయాలన్నారు. ఆంధ్ర బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నామన్నారు. ఆంధ్ర బ్యాంక్ ఉద్యోగుల సంఘం చైర్మన్ రాజేంద్రప్రసాద్, వారణాసి వి కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎన్ రెడ్డి లు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంక్ విశ్రాంత మహిళా ఉద్యోగులు చేస్తున్న అనేక సేవా సామాజిక కార్యక్రమాలు అభినందించదగ్గవిగా ఉన్నాయన్నారు

**పలువురికి అభినందనలు**

డాక్టర్ ఫనిశ్రీ నూతల పాటి, నెల్లుట్ల రమాదేవి లు ఆయా రంగాలలో చేసిన సేవలను గుర్తిస్తూ అభినందించారు. సర్వ మంగళ, పుష్ప హార్దికార్ లతో పాటు జి ఇందిరా, వి శ్యామల జనా భాయి లను సైతం అభినందించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా కారల్ మార్క్స్ వర్ధంతి
### విశ్వమానవ మనుగడకు కారల్ మార్క్స్ సిద్ధాంతమే సరైన మార్గం
### సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 14 (ప్రభాత ఉదయం)**

కార్ల్ మార్క్స్ 143 వర్ధంతి సందర్భంగా శనివారం గద్వాలలోని సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు మాట్లాడుతూ కారల్ మార్క్స్ జర్మన్ శాస్త్రవేత్త, తత్వవేత్త, ఆర్థిక వేత్త మరియు సోషలిస్టు విప్లవకారుడు అని, కొనియాడారు. యుక్త వయసులో మార్క్స్ ఏ దేశపు పౌరసత్వం లేని సమయంలో లండన్ లో జీవితం గడిపాడు. అలాగే లండన్ లోని మరో జర్మన్ తత్వవేత్త అయిన ఫ్రెడరిక్ ఎంగెల్స్ తో కలిసి అనేక పుస్తకాలు ప్రచుడించాడని, అందులో కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ముఖ్యమైనదని అన్నారు. ప్రపంచ సమాజంలో ఈయన సిద్ధాంతాలను మార్క్సిజం గా పిలుస్తారని,మార్క్సిజం ప్రధానంగా వర్గ పోరాటాల ద్వారా అభివృధి చెందిందని,పెట్టుబడిదారి వ్యవస్థ లో ఇది పాలక వర్గానికి,శ్రామిక వర్గానికి మధ్య ఘర్షణగా పరిణమిస్తుందన్నాడు. సమాజంలోని మనుషులందరికి సమాన హక్కులు కావాలని, మనుషులంతా ఒకటేనని విశ్వమానవ ఐక్యత సమానత్వం అనే ఆకాంక్షలు చాలా గొప్పవనీ కారల్ మార్క్స్ ని వారు కొనియాడారు. కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలు, ఆశయాల అనుగుణంగా అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, జిల్లా నాయకులు నారాయణ, రంగస్వామి, శేషన్న ,తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు

# గానుగుపహడ్ వంతెన పనులు ప్రారంభించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## యాసారపు కరుణాకర్



బ్రిడ్జిని సందర్శించిన నాయకులు



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 14(ప్రభాత ఉదయం):**

జనగామ హుస్నాబాద్ మార్గం లో గానుగుపహడ్ వద్ద ఎన్నో ఆందోళన పోరాటాల (2 సంవత్సరాల) తరువాత వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతం లో బ్రిడ్జి ల సాధన సమితి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ గానుగుపహడ్ చిటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలని గత రెండు సంవత్సరాలకు పైగా విడతల వారీగా చేసిన పోరాటాలకు దిగివచ్చిన ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న నిధులు మంజూరు చేయడం తో గానుగుపహడ్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కావడం జరిగిందన్నారు. అలాగే చిటకోడూర్ వంతెన కోసం నిధులు మంజూరు చేసి టెండర్ లు పిలిచి పనులు ప్రారంభం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ బ్రిడ్జల సాధన లో ఉద్యమాలకు సహకరించిన ప్రజలకు, ఉద్యమకారులకు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఏఎంసి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పాత్రికేయులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రిడ్జిల సాధన సమితి ప్రధాన కార్యదర్శి ఇరుగు సిద్దులు మాట్లాడుతూ జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ లో పలు సందర్భాలలో , సంబంధిత మంత్రులకు సమస్యను వివరించరని, నిధుల విడుదల లో కీలక పాత్ర పోసించారన్నారు. గాడిద పైన మంత్రుల ఫోటో తో నిరసన చేసి జైలు కు పోయిన ఉద్యమకారులను పరామర్శించి, బెయిల్ విషయం లో పూర్తిగా సహాయ సహకారాలు అందిచరన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ను సన్మానించిన గానుగుపహడ్ సర్పంచ్ శానబోయిన అనూష మహిపాల్ మాట్లాడుతూ బ్రిడ్జి ల నిర్మాణం కోసం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసిన ఉద్యమకారుల మీద పెట్టిన కేసుల ను బేషరతుగా ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ఉద్యమకారులు విడతల వారీగా చేసిన పోరాటాల ఫలితంగా నిధులు మంజూరు అయినాయని, చిన్న చిన్న పనులకు కూడా ప్రజలు రోడ్డు ఎక్కి నిరసన లు, రిలే నిరాహారదీక్షలు చేయడం, జైలు కు పోయే వరకు నిధులు మంజూరు కాకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వాలు ఉన్నదే ప్రజల కు సేవ చేయడం కోసమే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో బాల్నే ఉమాపతి గౌడ్, మరబోయిన రాజు, ఉప సర్పంచ్ కొర్ర శంకర్ నాయక్, సుధాకర్ రెడ్డి, జిఎంపీఎస్ జనగామ జిల్లా కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు యాదవ్, దడిగే సందీప్, గంధమల్ల సదానందం, కర్రే కమలాకర్, గొంగళ్ల కుమార్, మాల్గ మహేందర్, గడ్డం హరీష్, జోగు శివ తదితరులు పాల్గొన్నారు.

# మొజ్తబా ఆచూకీ చెబితే.. 10 మిలియన్ డాలర్లు
### రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా

**వాషింగ్టన్,మార్చి14 (ప్రభాత ఉదయం)**



ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే 'రివార్డ్ ఫర్ జస్టిస్'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

## ఛలో బడంగ్ పేట్ సభను విజయవంతం చేయండి
### జనంపల్లి వినోద్ కుమార్

**కొత్తకోట మార్చి 14 (ప్రభాత ఉదయం)**



కొత్తకోట మున్సిపాలిటీ కూడలిలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించనున్న "ఛలో బడంగ్ పేట్ -- బహుజన రాజ్యాధికార యుద్ధభేరి" మహాసభకు సంబంధించిన ప్రచార కరపత్రాలను బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ జనంపల్లి వినోద్ కుమార్ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరల పాలన ముగిసి రెడ్ల పాలన వచ్చినప్పటికీ బహుజన వర్గాల జీవన పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదని పేర్కొన్నారు. జనాభాలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు తమ రాజకీయ హక్కులు సాధించుకోవాలంటే ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ నెల 15న బి ఏ ఎం సి ఈ ఎఫ్ , డి ఎస్ -4 బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు బహుజన మహానేత మాన్యవర్ కాన్షీరామ్ గారి జయంతి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో "బహుజన రాజ్యాధికార యుద్ధభేరి" మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బహుజనుల ఐక్యత, హక్కులు మరియు రాజకీయ అధికార సాధన దిశగా ఈ సభ కీలక వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ప్రజలతో పాటు కొత్తకోట మండల గ్రామాల ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు , ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.







# విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మెదడుకు పదును పెట్టాలి
## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**కొత్తకోట మార్చి 14 (ప్రభాత ఉదయం)**

కొత్తకోట మండలంలోని రాయిణిపేట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన రెండు స్మార్ట్ టెలివిజన్లను ప్రారంభించి స్మార్ట్ క్లాసులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మెదడుకు పదును పెట్టి సొంతంగా ఆలోచించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల సైతం పిల్లలు ఏవైనా సందేహాలు అడిగినప్పుడు వారిని ప్రోత్సహించి వారి సందేహాలు అన్ని నివృత్తి చేయాలన్నారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని చదువులో ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనను శ్రద్ధగా వింటూ ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువుకోవాలని తెలిపారు. మంచి లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులతో పాటు, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్ అందించడం వంటి సౌకర్యాలు ఉంటాయన్నారు. కాబట్టి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు చూడకుండా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 76 మంది విద్యార్థులు ఉన్న రాయిని పేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య వచ్చే విద్యా సంవత్సరం 100కు చేరితే పాఠశాలకు కావాల్సిన అదనపు తరగతి గదులు సహా ఇతర సౌకర్యాలను కల్పించేందుకు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్వచ్ఛధనం, పచ్చదనం పెంపొందించాలన్నారు. ఇంత చక్కగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన పాఠశాల సిబ్బందిని గ్రామస్తులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ను పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం పాఠశాలలో పెయింటింగ్ కోసం సహకరించిన దాతలను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎంఈఓ కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, గ్రామానికి చెందిన ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు.. డిమాండ్‌కు అనుగుణంగా లభ్యత

**గ్యాస్ సరఫరాలో అసత్య ప్రచారాలను నమ్మవద్దు, తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు**

**జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దు.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**డిసిపి రాజా మహేంద్ర నాయక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 14(ప్రభాత ఉదయం):**



గ్యాస్ సరఫరా పైన సమీక్షా చేస్తున్న జిల్లా కలెక్టర్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, ఇతర సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరాపై శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా స్థాయి గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ (డీఎల్ఈఎస్ఎంసీ) సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం (12) గ్యాస్ ఏజెన్సీల పరిధిలో లక్షా అరవై వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, డిమాండ్ కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో సిద్ధంగా ఉన్నాయన్నారు. అనవసరంగా ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రజలెవరూ కూడా ఆందోళన చెందవద్దు అని, డిమాండ్ కు అనుగుణంగా గ్యాస్ లభ్యత ఉందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం గ్యాస్ డీలర్ల వద్ద ఉన్న నిల్వలను గమనిస్తూ ఉండాలని, వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సూచనల ప్రకారం అర్బన్ ప్రాంతాల్లో 25 రోజుల వ్యవధి, అలాగే రూరల్ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధి తరువాత మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని వివరించారు. అదే విధంగా అక్రమ గ్యాస్ తరలింపుపై సమాచారం అందించేందుకు గాను కలెక్టరేట్ లో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయ్ కి ఓటీపీ చెప్పి సహకరించాలని, వారి విధులకు ఎవరైనా ఆటంకం కలిగించినట్లయితే, అలాంటి వినియోగదారులపైన కూడా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఎల్పీజీ వినియోగదారులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీల వద్ద, ఆన్లైన్లో కానీ గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్ (లేదా) యాప్ లో గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద కేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, సోషల్ మీడియా, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి వార్తలను నమ్మవద్దని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రవీందర్, హసీనా బేగం, విక్రమ్, డీఏఓ అంబికా సోనీ, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీడబ్ల్యూఓ కోదండరాములు, ఇతర సంబంధిత అధికారులు, గ్యాస్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్, సభ్యులు, డిస్ట్రిబ్యూటర్ లు, తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 14(ప్రభాత ఉదయం):**

జిల్లా లో పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రారంభం కాగా వాటి నిర్వహణ కు సంబందించి సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించి చీఫ్ సూపరింటెండెంట్ లకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలు సూచనలను తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రం లోని సెయింట్ మేరీస్ స్కూల్, ధర్మకంచలో జెడ్పిఎచ్ఎస్ స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు, బయటి వ్యక్తుల ప్రవేశంపై నిషేధం, సిసి టివి కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి కఠిన చర్యలను పాటించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, డెస్కులు, సరైన వెలుతురు ఉండేలా చూడాలని...వేసవి తీవ్రత కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు.



అధికారులతో సమీక్షా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

## సాగునీరు.. విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 14(ప్రభాత ఉదయం):**

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలో పంటల పరిస్థితి, సాగునీటి అందుబాటు, విద్యుత్ సరఫరా అంశాలపై సంబంధిత అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి పారుదల, ఎన్పీడీసీఎల్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లాలో సాగులో ఉన్న పంటల స్థితిగతులను వివరంగా చర్చించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు తగిన విధంగా సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి వనరులు, నీటి వినియోగ నిర్వహణ ప్రణాళికలను సిద్ధం చేసి అందించాలని, ఆయకట్టుల పరిధి, కాలువల సామర్థ్యం వంటి వివరాలను సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించాల్సిందిగా ఎన్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలన్నారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు గాను అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, వారానికి రెండు రోజులు తప్పనిసరిగా సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీఏఓ అంబికా సోనీ, నీటిపారుదల ఎస్ఈ సీతారాం, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వినికిడి యంత్రాన్ని అందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

## 12 సంవత్సరాల హాసినికి అండగా నిలిచిన ఆసియా ఫౌండేషన్

**బాలికకు వినికిడి యంత్రాన్ని అందించిన ఆసియా ఫౌండేషన్**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 14(ప్రభాత ఉదయం):**

జిల్లా లోని జనగామ మండలం. ఎల్లంలా గ్రామానికి చెందినరేణుక నిరుపేద కుటుంబం కూలి పని చేసుకొని జీవనం కొనసాగిస్తున్న, తన కుమార్తె పుట్టుకతో చెవులు వినిపించక,మాటలు రాక బాధపడుతున్న 12 సంవత్సరాల హాసినికి మెరుగైన వైద్యం చేయించలేని పరిస్థితులలో ఉండగా, ఆసియా ఫౌండేషన్ వారికి సంప్రదించగా శనివారం చెవి వినికిడి యంత్రాన్ని అందించి వారికి అండగా నిలిచారు. దీనితో హాసిని, వారి తల్లి ఆనందభాష్పాలతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆసియా ఫౌండేషన్ ప్రతినిధి మహమ్మద్ మొయినుద్దీన్. తౌకిర్. శృతి. శివా. షాహిద్. తదితరులు పాల్గొన్నారు




## గద్వాల జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**జిల్లాలో 8,062 మంది విద్యార్థులకు 8,044 మంది హాజరు**

**18 మంది విద్యార్థులు గైర్హాజరు**

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి 14(ప్రభాత ఉదయం)**

పదోతరగతి పరీక్షలు జిల్లాలో శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 8,110 మంది ఉన్నారు. వీరికోసం జిల్లాలో 40 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శనివారం జరిగిన పరీక్షలకు 8,062 మంది విద్యార్థులకు గాను 8,044 మంది పరీక్షలకు హాజరుకాగా 18 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలల్లోకి అనుమతించే ముందు వారిని తనిఖీలు చేసి పంపించారు. దీంతో ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ ధరించిన విద్యార్థుల చేతి నుంచి వాటిని తొలగించి పరీక్షా కేంద్రంలోకి పంపించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జిల్లా పరీక్షల విభాగం అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను చేశారు.



## ఇంద్రేశంలో జంట హత్యల కలకలం

**పటాన్ చెరు, మార్చి 14 (ప్రభాత ఉదయం):**

ఓ ఇంటి కాపలాదారులుగా ఉంటున్న భార్యాభర్తలను అతి కిరాతకంగా హత్య కావించబడిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రేశంలో ఓ నిర్మాణ భవనానికి కాపలాదారుగా పనిచేస్తున్న దంపతులను గుర్తుతెలియని దుండగులు కిరాతకంగా హత్య చేశారు. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ సంఘటన గురించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా దొంగచింత తండాకు చెందిన సోమ్లా దశరథ్ (50), మాన్యమ్మ (45) దంపతులు జీవనోపాధి కోసం కొంతకాలం క్రితం నగరానికి వలస వచ్చారు. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో వాచ్‌మెన్లుగా చేరి, అక్కడే నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం పనుల కోసం వచ్చిన నిర్మాణ సిబ్బంది, దంపతులు రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గమనించి దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ జంట హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



## బషీర్ ఆధ్వర్యంలో ఈద్ కా రంజాన్ తోఫా

**పటాన్ చెరు, మార్చి 14 (ప్రభాత ఉదయం):**

బొల్లారం డివిజన్ మైనారిటీ యువ నాయకుడు బషీర్ ఆధ్వర్యంలో శనివారం ఈద్ కా రంజాన్ తోఫా ను కాంగ్రెస్ సీనియర్ నేతలు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఈద్ కా తోఫా అందించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మెన్ సయ్యద్ అజమతుల్లా హుస్సేన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి, వారాల వెంకటయ్య, మాజీ ఎంపిటిసి కృష్ణం రాజు, పాండు, మైనారిటీ నాయకులు తాహిర్, ఎం డి ఇమ్రాన్, అమీర్ ఖాన్,సోహేల్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బొల్లారంలో నీలం మధు ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు

**పటాన్ చెరు, మార్చి 14, (ప్రభాత ఉదయం):**

కాంగ్రెస్ మెదక్ పార్లమెంటరీ సమన్వయకర్త నీలం మధు ముదిరాజ్ పుట్టినరోజును బొల్లారం డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బొల్లారం డివిజన్ లోని బాలాజీ నగర్ కాలనీలో మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి అనుచరులతో కలిసి కేక్ కట్ చేసి నీలం మధు ముదిరాజ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ల జీవించి పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ యువసేన నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో పీఐబీ వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్

**పటాన్ చెరు, మార్చి 14 (ప్రభాత ఉదయం):**

సంగారెడ్డి జిల్లా విలేకరుల కోసం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) హైదరాబాద్ విభాగం ఈ నెల 17న వార్తాలాప్ మీడియా వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరవుతారని అందులో పేర్కొన్నారు. ఈ వర్క్‌షాపులో మహిళలపై లింగ ఆధారిత హింస, స్త్రీ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జర్నలిజంలో కృత్రిమ మేధ వినియోగంపై అవవగాహన కల్పిస్తారు. ఈ అంశాలపై ప్రముఖ పాత్రికేయురాలు సజయ కాకర్ల, ఫ్యాక్ట్ చెక్ శిక్షణ నిపుణురాలు సత్య ప్రియ బీఎన్ జర్నలిస్టులకు దిశానిర్దేశం చేస్తారు. విలేకరులతో సమన్వయాన్ని బలోపేతం చేయడం, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, పత్రికా రంగంలో వస్తున్న నూతన మార్పులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వారికి అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యం. సంగారెడ్డి జిల్లాకు చెందిన పాత్రికేయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పీఐబీ ఆ ప్రకటనలో కోరింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608